ప్రజాశక్తి
బుధవారం 10 డిసెంబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు : ఐజి

నెల్లూరు :జిల్లాలో నేరాల నిర్మూలనకు, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి తెలిపారు. మంగళవారం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన వేదాయపాళెం, నెల్లూరు రూరల్, పొదలకూరు, రాపూరు పోలీస్‌స్టేషన్లను ఎస్‌పి డాక్టరు అజిత వేజెండ్లతో కలిసి సందర్శించారు. ఆయన పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. పోలీసు స్టేషన్ల పరిధిలో పెండింగ్ కేసులు, క్రైం రికార్డు, పోలీసు స్టేషన్ పరిధిలో ప్రాంతాలల్లో ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితులు, నేర ప్రాంతాలల్లో వాటిని నియంత్రిం చేందుకు ఎటు వంటి చర్యలు తీసుకుంటున్నది అడిగి తెలుసుకున్నారు. పోలీసు స్టేషన్ సందర్శిస్తున్న సమయంలో ఆ ప్రాంతానికి చేరుకున్న కొంత మంది ఫిర్యాదు దారులతో ఆయన నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని సిబ్బందికి సూచనలు చేశారు. జిల్లాలో ఉన్న రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్, ల్యాండ్ గ్రాబర్స్‌పై నిరంతరం నిఘా ఉంచాలని, వారి కదలికలపై ఎప్పటికప్పుడు ఇంటెలిజెన్స్ విభాగం నుంచి సమాచారం సేకరించి, లా అండ్ ఆర్డర్‌కు హాని కలిగించే ప్రయత్నాలు ఉంటే వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ ఉన్నతాధికారులు ఉన్నారు.

మాట్లాడుతున్న ఐజి

సింహపురికి జరుగుతోన్న అన్యాయంపై సీనియర్ నాయకులు రగిలిపోతున్నారు..ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న ప్రాజెక్టులు ఒక్కటి లేకపోవడంతో గుర్రుమంటున్నారు...మంత్రివర్గ ఉపసంఘం చేసిన పనికి సిఎం చంద్రబాబునా యుడుని కలిసి తమ నిరసన తెలపాలనే ఆలోచన చేస్తున్నారు. టిడిపి సీనియర్ నాయకులు ఆనం రామానారాయణరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నేతృత్వంలో నేడో, రేపో ఎంపి, మంత్రులు, ఎంఎల్‌సి, ఎంఎల్ఎ, ఛైర్మన్లు అందరి కలసి నిర్ణయం చేయాలని చూస్తున్నట్లు సమాచారం..నెల్లూరు జిల్లాకు ఒక్క సోమశిల ప్రాజెక్టు తప్ప ఏ ఒక్క ప్రాజెక్టు కనిపించడం లేదు.. తిరుపతి జిల్లాకు సుమారు 25 ఆస్తులున్నాయి... ఇదే విషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్లాలని భావిస్తున్నారు. నేడు మాట్లాడకపోతే భావితరాలకు అన్యాయం చేసినట్లుననే భావన సీనియర్ నేతలు వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు జిల్లా ఇలానే ఉంటే వరినాట్లు, కోతలు తప్ప ఏమీ ఉండదనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్లనున్నారు.

అన్యాయంపై సీనియర్ల ఆగ్రహం..?

-సిఎంను కలవాలని నిర్ణయం
-టిడిపి నేతలు త్వరలో సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం .నెల్లూరు విషయంలో ద్వంధవైఖరి అవలంబిస్తుంది.. మంత్రివర్గ ఉప సంఘం ఏక పక్ష నిర్ణయాలపై జిల్లాలోని అధికారపార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఇప్పటికే ప్రభుత్వానికి లేఖ రాశారు. అన్ని సందర్భాల్లోనూ తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా విభజన విషయంలో గూడూరును నెల్లూరు లోనే ఉంచాలని ఆయన చెబుతున్నారు. రాపూరు, సైదాపురం, కలువాయి మండలాలను గత ప్రభుత్వంలోనే ఆనం రామనారాయణరెడ్డి జగన్‌తో మాట్లాడి జిల్లాలో ఉండేలా చూశారు. ప్రస్తుతం సీనియర్ రాజకీయ నేత, మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి కనీసం ఒక్క మాట చెప్పకుండా ఉప సంఘం ఆ మూడు మండలాలను తిరుపతి జిల్లాలో కలిపారు. ఈ విషయంలో ఆయన తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం . ఈ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తున్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జిల్లాకు జరిగిన అన్యాయంపై ఇప్పటికే పార్టీ నాయకత్వానికి తన నిరసన తెలిపారు. జిల్లాలో ఒక్క ప్రాజెక్టు లేకుండా తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఇప్పుడు మాట్లాకపోతే జిల్లాకు భవిష్యత్తు ఉండదనే ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. మరో వైపు మంత్రి అలగాని సత్యప్రసాద్ దుగరాజుపట్నం కోసం గూడూరును తిరుపతిలో కలిపామని చెబుతున్నారు. ఈ విషయమై సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుకొని ఇన్‌ఛార్జ్ మంత్రి ఫరూక్‌తో మాట్లాడినట్లు తెలిసింది. నేడో , రేపో జిల్లాలోని మంత్రులు, ఎంఎల్‌సి, ఎంఎల్ఎ, చైర్మన్లు, సీనియర్ నాయకులు ఒకచోట కలవాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలు స్తోంది. అటు తరువాత అందరూ కలిసి సిఎం వద్దకు వెళ్లి జిల్లాకు జరుగుతోన్న అన్యాయం గురించి చెప్పాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ విషయంలో పార్టీ, ప్రభుత్వం సరిగా స్పందిచక పోతే పార్టీ జిల్లాలో తీవ్రంగా నష్టపోతుందని సీనియర్ నాయకులు అభిప్రాయ పడుతు న్నట్లు సమాచారం.

నెల్లూరుకు సోమశిల ఒక్కటే..!

నెల్లూరు జిల్లాకు ఉన్న ప్రాధాన్యత, ప్రత్యేకతలు ఏమీ కనిపించడం లేదు. కేవలం ఒక్క సోమశిల ప్రాజెక్టు మినహా ఏవీ కనిపించడం లేదు. లక్ష కోట్లు బిపిసిఎల్ ప్రాజెక్టు, రామాయపట్నం పోర్టు, సోలార్ ప్రాజెక్టు ప్రకాశం జిల్లాకు వెళ్లిపోయింది. కృష్ణపట్నం పోర్టు అఫీసు మాత్రమే నెల్లూరులో ఉండగా, భూములు ప్రాజెక్టులు గూడూరులో ఉన్నాయి. అది కూడా ఎప్పుడు ఏం జరుగుతుందో నెలకొంది. ఏటు చూసినా జిల్లాకు తీవ్రమైన అన్యాయం జరిగింది. నెల్లూరు ప్రజలు తీవ్రమైన ఆగ్రహంతో రగిలిపోతున్నారు. మౌనంగా ఉండడంతో టిడిపి అధిష్టానం అంగీకారం అనుకుం టున్నారు. సమయం వచ్చినప్పుడు మార్పు కనిపిస్తుందని తెలియడం లేదు. రాష్ట్రంలోనే అత్యంత ధనిక జిల్లాగా ప్రస్తుతం తిరుపతి జిల్లా కనిపిస్తోంది. 1. తిరుమల, 2. తిరుపతి, 3. జాతీయ స్థాయి సంస్థల శ్రీహరికోట (షార్) 4. శ్రీకాళహస్తి దేవాలయం, 5. పక్షుల విడిది కేంద్రం నేలపట్టు 6. దుగరాజు పట్నం పోర్టు 7. శ్రీసిటీ సెజ్ (5700 ఎకరాలు విస్తీరణం) 8.మేనకూరు సెజ్ (5600 ఎకరాల విస్తీరణం) 9. వెంకటగిరి చేనేత, జాతర 10, కనుపూరు జాతర, 11. పెంచలకోన 12. కండలేరు జలాశయం 13.పులికాట్ సరస్సు 14. నిమ్మ పరిశ్రమ (గూడూరు) 15. సిలికా (చిల్లకూరు) 16. మైనింగ్ (సైదాపురం) 17. క్వార్ట్జ్ (రాపూరు) 18. ఇసుక (స్వర్ణముఖీ నది) 19 ఆక్వా (కోట, వాకాడు, చిట్టమూరు) 20. మైకా (సైదాపురం) 21 గూడూరు రైల్వే జెంక్షన్ 22 రేణిగుంట రైల్వే జంక్షన్, 23, పద్మావతి యునివర్సిటీ, 24, వెంకటేశ్వర యూనివర్సిటీ, 25. అంతర్జాతీయ విమానాశ్రయం 26. ఐఐటి, 27, జూపార్కుతో పాటు 28. లక్ష ఎకరాల్లో ఎర్రచందనం (రాపూరు) అనేక ప్రత్యేకతలు ఉన్నాయి.. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నారు. తమకు జరిగిన అన్యాయం గురించి గళమెత్తాలని సీనియర్ నాయకులు భావిస్తున్నారు. పోరాటం చేస్తారా, పార్టీ నిర్ణయ ప్రకారం మౌనంగా ఉంటారా చూడాలి..

గూడూరులో ఆందోళన చేస్తున్న దృశ్యం (ఫైల్)

జలవివాదాలు సృష్టించొద్దు..!

చంద్రబాబు మాట నిలబెట్టుకోవాలి - ప్రభుత్వానికి సిపిఎం విజ్ఞప్తి

ప్రజాశక్తి-నెల్లూరు

కూటమి ప్రభుత్వం చేపడుతున్న జిల్లాల పునర్విభజన కారణంగా భవిష్యత్తులో జిల్లాలో జలవివాదం ఏర్పడే అవకాశం ఉందని, దానికి అవకాశం ఇవ్వకూడదని, గూడూరు విషయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. మంగళవారం నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో సిపిఎం మీడియా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో చేపట్టిన జిల్లాల పునర్విభజన కారణంగా జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. గతంలో జిల్లా పరిధిలో ఉన్న శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం, శ్రీ సిటీ, సిలికా గనులు, మైకా గనులు, కష్ణపట్నం పోర్టు వంటి ప్రధాన వనరులు పక్క జిల్లాలకు వెళ్లిపోయాయని గుర్తుచేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో టిడిపి నాయకులు గత ప్రభుత్వం జిల్లాల పునర్విభజన సమయంలో కొన్ని తప్పులు చేసిందని,దాని వల్ల ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారన్నారు. గూడురును నెల్లూరు జిల్లాలో కలుపుతామని బహిరంగ సభల్లో ప్రజలకు హామీ చేశారన్నారు. అయితే ప్రస్తుతం టిడిపి నాయకులు చేసిన హామీలను విస్మరించి సోమశిల జలాశయం దక్షిణ కాలువ, కండలేరు జలాశయం మొత్తం తిరుపతి జిల్లాలోకి వెళ్తే జలవివాదం తప్పదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని గత ప్రభుత్వంలో జిల్లాల విభజన చేసేందుకు సిద్ధపడుతున్న సమయంలోనే సిపిఎం ఈ సమస్యను అప్పటి పాలకులకు, జిల్లా అధికారులకు వివరించిందన్నారు. దాని ఫలితంగానే గత ప్రభుత్వం వెంకటగిరి నియోజకవర్గంలోని కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను జిల్లాలో ఉండే విధంగా నిర్ణయం తీసుకుందన్నారు. కూటమి ప్రభుత్వం సరికొత్తగా జిల్లాల పునర్విభజన చేసేందుకు నిర్ణయం తీసుకోవడం అందులో భాగంగా జిల్లాలో ఉన్న కందుకూరు ప్రాంతాన్ని ప్రకాశం జిల్లాలోకి విలీనం చేయడం, గూడూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోకి రాపూరు, సైదాపురం, కలువాయి మండలాలను కలిపి తిరుపతి జిల్లాలో కలపాలని నిర్ణయం తీసుకుని ప్రతిపాధనలు సిద్ధం చేయడం జిల్లా ప్రజలను ఆందోళనకు గురిచేస్తుందన్నారు. ఈ ప్రతి పాద నలతో జిల్లాలో నూతనంగా జలవివాదం వచ్చే అవకాశం లేకపోలేదన్నారు. సోమశిల దక్షిణ కాలువ మొత్తం కండలేరు జలాశయం మొత్తం తిరుపతి జిల్లాలోకి వెళ్తే జిల్లాలో చేజర్ల పొదలకూరు మండలాలకు సాగునీటి కోసం తిరుపతి జిల్లా మీద ఆధారపడవలసి వస్తుం దన్నారు. ఇలాంటి ఇబ్బందులు లేకుండా ప్రస్తుతం ఉన్న విధంగా మూడు మండలాలను నెల్లూరు జిల్లాలోని కొనసాగించాలని సిపిఎం ప్రభుత్వాన్ని కోరు తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మాదాల వెంకటేశ్వర్లు,ఎస్‌కె రెహానా బేగం, మంగళ పుల్లయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

నేడు పెంచలయ్య సంతాప సభ

నెల్లూరు :స్థానిక 24వ డివిజన్ పరిధిలోని ఆర్‌డిటి కాలనీలో ప్రజానాట్యమండలి రూరల్ శాఖ కార్యదర్శి సిపిఎం సభ్యుడు కె.పెంచలయ్య సంతాప సభ సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో నేడు నిర్వహిస్తున్నట్లు రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూరల్ నియోజకవర్గం పరిధిలోని 24 వ డివిజన్ ప్రాంతం ఆర్. డి. టి కాలనీలో గంజాయి, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా, యువతను చైతన్యవంతం చేస్తూ డ్రగ్స్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ప్రజానాట్యమండలి రూరల్ కార్యదర్శి కె పెంచలయ్య గత నెల 28న గంజాయి బ్యాచ్ చేతిలో హత్యగావించబడ్డాడు. మృతుడు పెంచలయ్య సంతాప సభ సిపిఎంరూరల్ కమిటీ ఆధ్వర్యంలో నేటి 10 గంటలకు సంతాప సభ జరుగుతుందన్నారు. ప్రజాసంఘాలు, మేధావులు, పార్టీ సానుభూతిపరులు, శ్రేయోభిలాషులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

హరిప్రసాద్‌కు పరామర్శ

ప్రజాశక్తి-కందుకూరు : బిసి ఉద్యమ నాయకుడు గాండ్ల హరిప్రసాద్ హార్ట్ సమస్తఓ చికిత్స అనంతరం ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనను మంగళవారం వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ హరి ప్రసాద్ స్వగహానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య యోగ క్షేమాల విచారించారు. ఈ మధ్యనే హరి ప్రసాద్ మూడో కుమారుడు రమణ రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కుటుంబ పెద్దగా మనోధైర్యం తోఉండాలని ధైర్యం చెప్పారు.ఆయన వెంట వెంట షేక్ రఫీ,ముప్పవరపు కిషోర్, గణేషం గంగిరెడ్డి,పాశం కొండయ్య, బద్దిపూడి జయరావు , షేక్ సంధాని భాష, వుచ్చులూరి రవీంద్ర, షేక్ నయాం భాష, షేక్ రహీం, షేక్ అబ్దుల్ కలాం, దేవరకొండ ఆదిలక్ష్మి ఉన్నారు.

లోకేష్‌ను కలిసిన సందీప్

ప్రజాశక్తి-కందుకూరు :రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే కోసం విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ ప్రస్తుతం అమెరికాలోని డల్లాస్ లో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడే ఉంటున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు చిన్నకుమారుడు సందీప్ లోకేష్‌ని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. లోకేష్‌ను కలిసి స్వాగతం పలికారు. ఎలా ఉన్నావు.. ఏం చదువుతున్నావు అని వివరాలు తెలుసుకున్న లోకేష్, యువత రాజకీయాల్లోకి రావాలని, 'మీ నాన్న లాగే ప్రజలకు సేవ చేయాలని సందీప్‌తో సరదాగా మాట్లాడారు.

వైద్య ఖర్చులకు సాయం

ప్రజాశక్తి-కందుకూరు :కేన్సర్‌తో పోరాడుతున్న వ్యక్తికి ఎంయల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సాయం చేశారు. ట్రీట్‌మెంట్ కు 10 లక్షలు మంజూరు చేయించారు. కందుకూరు మండలం కోవూరు గ్రామానికి చెందిన చుంచు రాంబాబుకు 2 నెలల కిందట బోన్ క్యాన్సర్ రావడంతో, ట్రీట్మెంట్ కోసం దాదాపు 6 లక్షలకు పైగా ఖర్చు పెట్టుకున్నాడు. ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఆస్పత్రికి వెళ్లాలంటే చేతిలో డబ్బులు లేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో తన బాధను ఎంఎల్ఎకు చెప్పుకున్నారు. స్పందించిన ఎంఎల్ఎ నాగేశ్వరరావు సిఎం దృష్టికి తీసుకెళ్లి ఎల్ఒసి ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. ఆ సాయంతో రాంబాబు ప్రస్తుతం హైదరాబాద్ లోని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్నాడు.

మద్యం షాపులో చోరీ

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :వలేటివారిపాలెం ఎస్.వి.ఎస్ వైన్స్ షాపులో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. దుకాణంలో ఉన్న రూ. 10 వేలు నగదు, నాలుగు ఫుల్ మద్యం బాటిళ్లు అప అపహరించారు. దుండగులు వైన్ షాప్ పైన రేకులు పైకి లేపి దుకాణంలోకి వెళ్లి నగదు, మద్యం బాటిళ్లు అపహరించక పోయినట్లు దుకాణం యజమాని కృష్ణయ తెలిపారు. సోమవారం రాత్రి 10 గం టలకు సేల్సమెన్ యథావిధిగా దుకాణం మూసివేసి ఇంటికి వెళ్లి మరుసటి రోజు మంగళవారం ఉదయం 10 గంటలకు దుకాణం తీయగా దుకాణం రేకులు పైకి లేపి చోరీ జరిగినట్లు తెలిసిందన్నారు.దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణ

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : మండలంలోని అంకభూపాలపురం రెవెన్యూ పరిధిలో సర్వేనెంబరు 180-3లో చెత్త సంపద కేంద్రానికి కేటాయించిన 25 సెంట్లు స్థలం ఆక్రమణల గురైంది. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి దున్ని జామాయిల్ సాగుకు సిద్ధం చేస్తున్నారు. అంకభూ పాలపురంలో చెత్త సంపద కేంద్రం లేకపోవడంతో గత నాలుగు నెలల కిందట రెవెన్యూ అధికారులు సర్వే నెంబరు 189-3లో 25 సెంట్లు స్థలం గుర్తించి స్థలను పోజీషన్ ఇచ్చి కేంద్రం నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదికలు పంపించారు. ఇప్పుడు అది ఆక్రమణకు గురికావడంతో స్థానిక ప్రజలు అవాక్క య్యారు. సంబంధిత అధికారులు స్పందించి స్థలంలోని ఆక్రమణలను తొలగించాలని ప్రజలు, గ్రామస్తులు కోరుతున్నారు.

వీధి దీపాలు ఏర్పాటు

ప్రజాశక్తి -గుడ్లూరు :గుడ్లూరులో వీధి దీపాలు వెలిగించాలని స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు గుడ్లూరు సర్పంచి పాలకీర్తి శంకర్ ఆధ్వర్యంలో స్థానిక ఎంఎస్ఆర్ గిరిజన కాలనీలో వీధి దీపాలు మంగళవారం వెలిగించారు. గత కొంతకాలంగా ఈ దీపాలు వెలగక పోవడంతో అంధకారంలో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. స్థానికులు అనేకసార్లు విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో స్పందించిన ఎంపిడిఒ వై వెంకటే శ్వరరావు ఆదేశాల మేరకు సర్పంచి శంకర్ ఎట్టకేలకు వీధి దీపాలు వెలిగించారు.

పొంచి ఉన్న ప్రమాదం..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని వరిగొండ-తోటపల్లిగూడూరు గ్రామాల మధ్య ఆర్ అండ్ బి రోడ్డుపై గత వారం రోజుల కిందట పెద్ద గొయ్యి ఏర్పడింది. ఆ రోడ్డు కింద వెళ్ళే ఇరిగేషన్ కాలువ కలవర్టర్ కుంగిం ది. దీంతో ఆ రోడ్డు గుండా నడిచే వాహనాల రాకపోకలకు ప్రమాదభరితంగా మారింది. దీనికి మరమ్మతులు చేసే విషయంలో ఆ ర్ అండ్ బి శాఖ అధికారులు నిర్లక్ష్యం కారణ ంగా ప్రజల ప్రమాదాల భారినప డుతు న్నారని ప్రజలు, వాహన చోదకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానమైన ఆర్ అండ్ బి రోడ్డులో గోతి ఏర్పడితే ఆర్అండ్‌బి శాఖాధి కారులు స్పందించకపో వడంపై ప్రజలు పెదవి విరుస్తున్నారు.అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలన్నారు.

డిఎస్‌పిని కలిసిన టిడిపి నాయకులు

కందుకూరు :జమ్మలమడుగు, డి.ఎస్.పి కె వెంకటేశ్వర రావుని కందుకూరులో టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. గతంలో కందుకూరులో ఎస్ఐగా,సిఐగా పనిచేశారు. ఆయనతో ఉన్న పరిచయంతో ముస్లిం నాయకులు కలిశారు. కందుకూరు మాజీ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా. కందుకూరు మైనార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నసీర్. సాఫ్ట్వేర్ ముస్తాక్, సయ్యద్ ఖాదర్ వలీ, టిడిపి నాయకులు సమద్ . గౌస్ బాషా ఉన్నారు.

లార్వా లేకుండా చూడాలి

ప్రజాశక్తి-నెల్లూరు :ఆశాలు ఇంటింటి సర్వే నిర్వహించిన సమయంలో నిల్వ చేసి ఉన్న నీటిలో లార్వా ఉన్నది.. లేనిది పరిశీలించి, లార్వా ఉన్న నీటిని వినియో గించడం వల్ల కలిగే అనర్ధాలను ప్రజలకు వివరించాలని జిల్లా మలేరియా అధికారి ఈ.హుస్సేనమ్మ సూచన చేశారు. మంగళవారం కోటమిట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాలకు జాతీయ జనిత వ్యాధుల గురించి వివరిం చారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం డాక్టర్, కోఆర్డినేటర్, మల్లికార్జునపురం, రాజాగారివీధి, చాకలి స్ట్రీట్, కోటమిట్ట, ఆరోగ్యకర్యకర్తలు, ఆశాలు ఉన్నారు.

'దిత్వా' బాధిత రైతులకు భరోసా..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

'దిత్వా' తుపాన్ కారణంగా జిల్లాలో పెద్ద ఎత్తున రైతులకు నారు, నారుమళ్లు, దెబ్బతిన్నాయి. జిల్లాలో సుమారు 16 వేల ఎకరాల్లో నష్టం జరిగింది. నీరు నిలిచిపోవడంతో నార్లు కుళ్లిపోయాయి..సర్వేపల్లి నియోజకవర్గంలోని మనుబోలు, వెంకటాచలం, ముత్తుకూరు టిపి గూడూరులో తీవ్ర నష్టం జరిగింది. ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చంనాయుడుతో మాట్లాడి రైతులకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలు ఇవ్వడానికి ఏర్పాట్లు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో జిల్లాలోని 2200 క్వింటాళ్లు విత్తనాలు పంపిణీ చేయడానికి వ్యవసాయ అధికారులు ఏర్పాట్లు చేశారు. మంగళవారం పలుచోట్ల పంపిణీ చేశారు...

❍80 శాతం విత్తన సబ్సిడీ
❍2200 క్వింటాళ్లు పంపిణికి సిద్ధం
❍సోమిరెడ్డి ప్రత్యేక చొరవ

మొన్న " మొంథా" తుపాన్, నిన్న "దిత్వా" తుపాన్ కారణంగా జిల్లాలో రైతులుపెద్ద ఎత్తున నష్టపోయారు. జిల్లా వ్యాపితంగా నారుమళ్లు, నాట్లు వేశారు. వారం రోజులు కురిసిన భారీ వర్షాలకు కండలేరు కాలువ పొంగిపోర్లడంతో సర్వేపల్లి పెద్ద ఎత్తున నష్టపోయింది. నారు మళ్ల నదులను తలపించాయి. రోజు తరబడి నీళ్లలో నానడంతో పూర్తిగా దెబ్బతిన్నాయి. అధికారులు ప్రాథమిక అంచనా ప్రకారం జిల్లా వ్యాపితంగా 16 వేల ఎకరాల్లో నారుమళ్ళు,నాట్లు దెబ్బతిన్నాయని రికార్డులు తయారు చేశారు. ఇక్కడ సుమారు 14 వేల క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉంటుందని కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక పంపారు. జిల్లాలోని 21 మండలాల్లో 215 గ్రామాల్లో భారీగా నష్టం జరిగింది. వరి, వేరుశనగ, మినుము, శనగ, మొక్కజొన్న, పంట దెబ్బతిన్నాయి. జిల్లాలో నిల్వ ఉన్న విత్తనాలను కెఎన్ఆర్, ఆర్ఎన్ఆర్ విత్తనాలు రైతులు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గోదాముల్లో నిల్వ ఉన్న విత్తనాలు మంగళవారం వివిధ ప్రాంతాలకు తరలించారు. ఉన్నంత రైతులకు ఇస్తామని, డిమాండ్‌ను బట్టి ఇతర ప్రాంతాల నుంచి వచ్చే విత్తనాలు పంపిణీ చేస్తామని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే కొందరు విత్తనాలు బయట తెచ్చుకున్నారు.

సోమిరెడ్డి చొరవతో మంత్రి ఆదేశాలు..!

సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మంగళవారం వ్యవసాయశాఖ మంత్రి కె. అచ్చంనాయుడుతో ఫోన్‌లో మాట్లాడారు. సర్వేపల్లితోపాటు జిల్లాలో పెద్ద ఎత్తున రైతులు నష్టపోయారని, వెంటనే విత్తనాలు ఇవ్వాలని కోరారు. ఒకటి, రెండు రోజుల్లో పంపడానికి ఏర్పాట్లు చేస్తామని ఆయన తెలిపినట్లు తెలిసింది. అలస్యం చేస్తే రైతులు ప్రయివేటు వ్యక్తుల వద్ద కొనుగోలు చేసుకోవాల్సి వస్తుందని వెంటనే అనుమతి ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. జిల్లాలోని విత్తన నిల్వ కేంద్రంలోని 2500 క్వింటాళ్ల విత్తనాలను వెంటనే రైతులకు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశాలతో వ్యవసాయం శాఖ జెడి పి. సత్యవాణి జిల్లాలోని వివిధ రైతు సేవా కేంద్రాలను విత్తనాలు పంపారు. మనుబోలు, తదితర ప్రాంతాల్లో సాయంత్రం నుంచే రైతులకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలు పంపిణీ ప్రారంభించినట్లు జెడి తెలిపారు. మిగిలినవి రైతులకు పంపిణీ చేస్తామని ప్రకటించారు. మంత్రి అచ్చం నాయుడుకు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దన్యవాదాలు తెలిపారు.

కోటి సంతకాల సేకరణ

ఉద్యమం విజయవంతం : బుర్రా

ప్రజాశక్తి-కందుకూరు : మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణలో భాగంగా నియోజకవర్గంలో జరిగిన ప్రజా ఉద్యమం విజవంతమైందని వైసిపి నియోజ కవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ చెప్పారు. మంగళవారం అయన ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వ వైద్యం ప్రజల హక్కు అని మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి పిలుపులో భాగంగా చేపట్టిన ఈ ఉద్యమంలో నియోజకవర్గంలో సక్సెస్ అయిం దన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన పార్టీ జిల్లా అధక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.రేపు ఉదయం పది గంటలకు కందుకూరు నియోజకవర్గంలో సేకరించిన వినతి పత్రాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనం ద్వారా జిల్లా అధ్యక్షులకు అందించేందుకు జండా ఊపి పంపించనున్నట్లు తెలిపారు.

ఘనంగా ఫేర్‌వెల్ డే వేడుకలు

ప్రజాశక్తి - కందుకూరు :పట్టణంలోని బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ ఐఐటి,మెడికల్ అకాడమీ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫేర్‌వెల్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో కళాశాల ప్రాంగణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ విద్యార్థులకు చక్కని విలువలతో కూడిన విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పుతూ మా విద్యాసంస్థలు అభివద్ధి చెందడానికి ఎల్లవేళలా కషి చేస్తున్న అధ్యాపక బందానికి,ఆదరిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్ర బాబు మాట్లాడారు. ఉపాధ్యాయులను సన్మానించి, బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్స్ అబ్బూరి వెంకటేశ్వర్లు,షావుల్ హమీద్,ఇర్ఫాన్,పొన్నగంటి వెంకటరావు,ఇంచార్జి వెంకారెడ్డి,తదితర ఉపాధ్యాయ సిబ్బంది,కందుకూరు ఆక్స్ఫర్డ్ పాఠశాల ప్రిన్సిపాల్స్,సిబ్బంది,డిగ్రీ కళాశాల సిబ్బంది, కనిగిరి కాలేజ్ డైరెక్టర్ రాంబాబు,కనిగిరి కాలేజ్,స్కూల్ సిబ్బంది ఉన్నారు.

ఎపిలో 638 పారిశ్రామిక పార్కులు

ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామిక పార్కుల పెరుగు దలకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేంటో తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ కోరారు. మంగళవారం లోక్‌సభలో ఈ మేరకు పారిశ్రామిక పార్కుల అంశంపై వివరాలు ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపాదించబడిన, నిర్మాణంలో ఉన్న, అలాగే పనిచేస్తున్న పారిశ్రామిక పార్కుల వివరాలు కోరారు. గత ఐదేళ్లలో పారిశ్రామిక పార్కులలో తయారు చేయబడిన ఉత్పత్తుల విలువ ఎంతని ప్రశ్నించారు. నిర్దిష్ట ఉత్పత్తుల తయారీ కోసం ప్రభుత్వం కేటాయించిన పారిశ్రామిక పార్కుల వివరాలు ఆరా తీశారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర వాణిజ్యం పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద సమాధానం ఇచ్చారు. పరిశ్రమలు అనేవి రాష్ట్రానికి సంబంధించిన అంశమని, వివిధ ప్రాంతాల్లో పారిశ్రామిక అభివద్ధి కోసం భారత ప్రభుత్వం.. పరిశ్రము, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం ఇతర కేంద్ర మంత్రిత్వ శాఖలు తగిన విధానపరమైన మద్దతు అందిస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో 638 పార్కులు ఉన్నాయన్నారు.

డీప్ సీ ఫిషింగ్‌పై ప్రశ్న

ఆంధ్రప్రదేశ్ తీరం వెంబడి డీప్ సీ ఫిషింగ్ అభివద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏంటని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం లోక్‌సభలో ఈ మేరకు పలు అంశాలను ఆరా తీశారు. డీప్ సీ ఫిషింగ్‌కు ఉపయోగిస్తున్న పడవల సంఖ్య ఎంత అని వేమిరెడ్డి ప్రశ్నించారు.

రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి గాయాలు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

జాతీయ రహదారిపై మలుపు వద్ద రెండు కార్లు వేగంగా వెళ్తూ ఎదురెదురుగా ఢీకొన్న సంఘటన సంఘటనలో ఏడుగురికి గాయాలైన సంఘటన మండలంలోని బొంతవారిపాలెం సమీపంలో మగళవారం జరిగింది. వివరాల మేరకు వలేటి వారిపాలెం హైస్కూల్లో పనిచేస్తున్న హెచ్ఎం కమల్ కుమార్ తో పాటు టీచర్లు కత్తి ఐజక్ బ్రహ్మయ్య రామారావు. ఎన్ఎల్ కుమార్ కందుకూరు నుంచి పలేటివారిపాలెం హైస్కూల్‌కు కారులో వెళ న్నారు. అదే సమయంలో నూకవరం నుంచి కందుకూరు వెళ్తున్న కారు ఎదురుగా వచ్చి ఉపాధ్యాయుల కారును ఢీకొట్టింది. దీంతో ఉపాధ్యాయుల కారులోని హెచ్ఎం కమల్ కుమార్, టీచర్లు కత్తి ఐజక్ బ్రహ్మయ్య రామారావు. ఎన్ఎల్ కుమార్ గాయపడ్డారు. నూకవరం నుంచి వెళ్తున్న కారులో ఉన్న రావినూతల సూర్య, డ్రైవర్‌కు స్వల్ప గాయాల య్యాయి. ప్రమాదంలో గాపడ్డ వారందరినీ 108 వాహనం ద్వారా కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందజేస్తున్నారు. వలేటివారిపాలెం ఎస్ఐ మరిదినాయుడు. మన సిబ్బందితో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలోని స్కానింగ్ నిర్వాహకులు ఎట్టి పరిస్తులలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదని,అందుకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టరు వి.సుజాత హెచ్చరించారు.మంగళవారం డిఎంహెచ్ఓ ఛాంబర్‌లో "గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేద చట్టం" జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేద చట్టం అమలు పై సమీక్షించించారు. స్థాయి సలహా సంఘ సమావేశములో చైర్ పర్సన్ డాక్టరు సి హెచ్ కిరణ్, కమిటీ సభ్యులు ఉన్నారు.

అంకాలజీ రంగంలో

గణనీయమైన పురోగతి

ప్రజాశక్తి-నెల్లూరు :భారతదేశంలో మెడికల్ అంకాలజీ రంగం గణనీయమైన పురోగతి సాధించిందని, ఈ రంగంలో కేన్సర్ బాధితులకు అత్యాధునిక చికిత్సా విధానాలు, అధునాతన మందులు సుశిక్షితులైన వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని మెడికవర్ అంకాలజీ విభాగం వైద్యులు డాక్టర్ వై. మౌనికరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆమె మెడికవర్ వైద్యశాలలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కేన్సర్‌తో బాధపడుతున్న వారికి అధునాతన చికిత్సలు అందజేసేందుకు అత్యాధునిక, సాంకేతిక పద్దతులపై పరిశోధన చేసి కొత్త చికిత్స విధానాలు, వ్యక్తిగత వైద్యం (పర్సనలైజ్డ్ మెడిసిన్) అంకాలజీ విభాగంలో అందజేస్తున్నట్లు తెలిపారు. ఏఐ (కృత్రిమ మేధస్సు) వంటి సాంకేతికతలు కూడా కేన్సర్ నిర్ధారణ చికిత్స ప్రణాళికలో సహాయపడుతున్నాయి. కేన్సర్ గాఢత అయినప్పుడు, మెడికల్ అంకాలజిస్ట్ సూచనల మేరకు చికిత్స తీసుకోవడం, చికిత్స సమయంలో దుష్ప్రభావాలు సమర్థవంతంగా ఎదుర్కోవడం ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ముఖ్యమని తెలిపారు.


డాక్టర్ వై మౌనికా రెడ్డి

సామర్థ్యాల పెంపుపై శిక్షణ

ప్రజాశక్తి-కావలి: స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారి ఆదేశల మేరకు, మంగళవారం కావలి పురపాలక సంఘం కౌన్సిల్ హాల్‌లో కావలిమున్సిపా లిటీల పరిధి లోని శానిటరీ. అమినిటీ వెల్ఫేర్ సెక్రటరీలకు ఒకరోజు సామర్థ్యాల పెంపు శిక్షణ కార్యక్రమం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారు నియమించిన నాలెడ్జ్ పార్ట్నర్స్ అయిన ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్న మెంట్ వారిచే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ పురపాలక సంఘం ఎంతో కీలకమైనదని, వీటి గురించి క్షుణ్ణంగా తెలుసుకుని ఆచరిస్తే చెత్త నుండి సంపద పొందవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ నిబద్ధతతో అభ్యసించాలని కోరారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛకావలిగా తీర్చిదిద్దా లంటే, అందరూ చెత్తను వేరుచేసి మున్సిపల్ సిబ్బంది వారు వచ్చిన ప్పుడు వారికి అందిం చాలని స్వచ్ఛత విషయం లో అందరూ బాధ్యత వహిస్తే స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ కావలి గా తీర్చిదిద్దవచ్చు అని అన్నారు. శిక్షణ కార్యక్రమం సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ తడి పొడి హానికర ప్లాస్టిక్ వేస్ట్ ఈ వేస్ట్ నిర్వహణ గురించి విరివిగా అవగాహన కల్పించి, వార్డులో ఏ విధంగా నిర్వహించాలి అనే అంశాల పై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్న మెంట్ నుండి రిసోర్స్ పర్సన్స్ గా శ్రీమతి. ఆర్. రమాదేవి. వై. జయ మధురిమ వి. తిరుపతిరావు ఇందులో పాల్గొని శిక్షణిచ్చారు. పురపాలక ప్రజలలో మార్పు రావాలంటే ముందుగా మన ప్రవర్తనలో మార్పు రావాలని తెలియజేశారు.కార్యక్రమంలో పురపాలక సంఘ సిబ్బంది, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

మెడిసిన్ నాణ్యతగా ఉండాలి

ప్రజాశక్తి-కావలి:ప్రజలకు అందించే మెడిసిన్ నాణ్యతగా ఉండాలని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి చెప్పారు. అందులో లోపాలు ఉంటే డ్రగ్ నియంత్రణ కేంద్రానికి తెలియజేయొచ్చని చెప్పారు. పట్టణంలోని ఐకాన్ సెంటర్లో నూతనంగా నిర్మించిన డ్రగ్ నియంత్రణ అధికారి కార్యాలయాన్ని మంగళవారం ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఆయనకు ముందుగా మెడికల్.షాప్ అసోసియేషన్ ,టిడిపి నేతలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు.



డివిజన్ స్థాయిలో 900 మెడికల్ షాప్ లో ఉన్నాయని చెప్పారు. వారిచ్చే ముందులు ఎలాంటి లోపాలు ఉండకూడదని తెలిపారు. అలాంటివి ప్రజలు గుర్తించి డ్రగ్ నియంత్రణ అధికారికి ఫిర్యాదు చేయొచ్చని చెప్పారు. జంతువులకు అందించే మందులు కూడా ఎక్స్పైరీ డేట్ లోఉండకూడదన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎంతో వైద్యం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, కావలి టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, సోమశిల మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు, కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, అర్షియా బేగం, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు బొబ్బ సాయి, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

రైల్వే ఆస్పత్రి ఏర్పాటుపై స్పందన.

ప్రజాశక్తి-బిట్రగుంట.:రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, నెల్లూరు లోక సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని ప్రత్యక్షంగా కలిసి, నెల్లూరు జిల్లా ప్రధాన కార్యాలయంలో పూర్తిస్థాయి రైల్వే ఆసుపత్రి ఏర్పాటు చేయాలని మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ మంత్రి ప్రతిపాదనను సానుకూలంగా అంగీకరించినట్లు వెల్లడించారు.నెల్లూరు రైల్వే స్టేషన్ రోజుకు 22,000 మందికి పైగా ప్రయాణికులను, 110 రైళ్లను నిర్వహిస్తున్న, ఇప్పటికే స్టేషన్ అభివృద్ధికి రూ.102 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అయినప్పటికీ, ఇంత పెద్ద జిల్లాకేంద్రంలో ఇప్పటికీ

రైల్వే ఆసుపత్రి లేకపోవడం ఉద్యోగులు, పింఛన్‌దారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేలా చేస్తోంది. నెల్లూరులో 500 మంది రైల్వే ఉద్యోగులు, 850 మంది పింఛన్‌దారులు ఉండగా, నెల్లూరులో వెంటనే పూర్తి స్థాయి రైల్వే ఆసుపత్రిని ఏర్పాటు చేయాల్సిన అవసరం అత్యవసరమని మంత్రికి వినతి పత్రాన్ని అందజేశామని తెలిపారు. ఈ విజ్ఞప్తిని మంత్రి అశ్విని వైష్ణవ్ ఎంతో సానుకూలంగా తీసుకొని, నెల్లూరులో రైల్వే ఆసుపత్రి ఏర్పాటు ప్రతిపాదనను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రైల్వే ఉద్యోగులు, పింఛన్‌దారులు తమ జీవితమంతా రైల్వే సేవకు అంకితం చేశారు. ఇప్పుడు వారికి అవసరమైన సమయంలో సమీపంలోనే వైద్య సదుపాయం అందుబాటులో ఉండాలి. నెల్లూరులో రైల్వే ఆసుపత్రి ఏర్పాటుకు కేంద్ర మంత్రి అంగీకరించడం చాలా సంతోషం గా ఉందని తెలిపారు.

ఐఎంఏ ప్రతినిధులకు సత్కారం

ప్రజాశక్తి-కావలి.: పట్టణ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పట్టణ ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ మంచికంటి. రామస్వామి, డాక్టర్ బి. ప్రవీణ్ కుమార్, ప్రముఖ అనస్తీషియ డాక్టర్ ఈ. వెంకటేష్ లు కావలి పట్టణ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ ఎం ఏ) నూతన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులుగా ఎన్నికైనందున పట్టణ జె వి వి కార్యవర్గ సభ్యులుమర్యాద పూర్వకంగా, ఆత్మీయంగా కలుసుకున్నారు. మంగళవారం దుశ్శాలువ పూలమాలల తో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జెవివి కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సామాజిక స్పృహ, దాతత్వం, సేవాతత్పురులైన డాక్టర్లను సన్మానించడం గర్వించదగిన విషయమన్నారు."డాక్టర్స్ లివింగ్ గాడ్స్" అని వైద్యభాగంలో రాణిస్తూఅదే విధంగా సామాజిక కార్య క్రమంలో ముందుండడం కావలి పట్టణం చేసుకున్న అదష్టంఅనికొనియాడారు. కార్యక్రమంలో, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి. హరనాద్, కోశాధికారి టి. సుబ్బరామశర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పాపిశెట్టి. జానకిరామ్, పట్టణ ఉపాధ్యక్షులు ఎస్.కె. ఖాదర్ భాష, సి. కల్లయ్య, సహాయ కార్యదర్శులు సి. హెచ్. శారద, ఎం. మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సన్మానిస్తున్న దృశ్యం

కంటి చూపు దైవం విపిఆర్

ప్రజాశక్తి-ఉదయగిరి : మెట్ట ప్రాంత ప్రజలకు జిల్లా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు అందిస్తున్న ఉచిత నేత్ర వైద్య సేవలను ఈ ప్రాంత ప్రజలు వారిని దైవంగా భావిస్తున్నారని మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి, నాయకులు మట్ల రామయ్య లక్ష్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం బిట్ -3 సచివాలయం పరిధిలోని యాదవ వీధిలో ఈ పి ఆర్ ఉచిత సేవల బస్సు సర్వీసు శిబిరాన్ని ప్రారంభించి

స్థానికులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు కంటి అద్దాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఈ ప్రాంత ప్రజలను గుర్తించి ఈ సేవలను ఉదయగిరి ప్రజలకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా అందించడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, మట్ల రామయ్య లక్ష్మయ్య బొజ్జ శ్రీనివాసులు, గాజుల బాబు, అంకయ్య కూటమి నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

ఉద్యోగుల అభినందన సభ

ప్రజాశక్తి - కావలి.:అధికారులు, ఉద్యోగుల సమిష్టి కృషి కారణంగా కావలి డిపో అభివృద్ధి పథంలో పయని స్తోందనని ఎపిఎస్ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ డి. ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం కావలి డిపో గ్యారేజ్ ఆవరణలో ఆదర్శ ఉద్యోగుల అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ, కావలి డిపో గత మాసంలో ఈపికె (కిలోమీటర్ కు సంపాదన) లో రీజియన్ లో ప్రథమ స్థానంలో ఉందని, జీరో బ్రేక్ డౌన్ (బస్సు మధ్యలో ఆగిపోవడం లేకపోవడం) జీరో కంప్లైంట్స్(ఫిర్యాదులు లేకపోవడం) సాధించిందని అన్నారు. కార్యక్రమంలోఅత్యధిక బస్సు ఆదాయం సాధించిన కండక్టర్లు టి. శివకుమార్, జి విజయ్ బాబు, ఎస్కె కాలేషా, అత్యధిక ఇందన పొదుపు చేసిన డ్రైవర్లు సయ్యద్ షాజహాన్, కె చెంచయ్యలకు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజినీర్ (మెకానికల్) బి.మల్లికార్జున, సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం. రామకృష్ణ, ఉద్యోగ సంఘ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

- ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని జిల్లా అడిషనల్ వైద్యాధికారి ఖాదరవల్లి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అర్బన్ పిహెచ్సి ప్రభుత్వ వైద్యశాలలో జిల్లా అడిషనల్ వైద్యాధికారి ఖాదర్ వలీ వైద్యశాలను సందర్శించారు. అర్బన్ పిహెచ్సి వైద్యశాల వైద్యులు డాక్టర్ అస్మాకి, ఆశాలకు ఆశా డే సందర్భంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఈనెల 21 నుంచి 23 తేదీ వరకు మూడు రోజులు పాటు జరుగుతుందని తెలిపారు. 0నుండి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో వ్యాధి రాకుండా మున్సిపాలిటీ పరిధిలో పోలియో బూత్ వద్ద 2842 మందికి పోలియో చుక్కలు వేస్తారని, మున్సిపల్ బస్టాండ్ నెల్లూరు పాలెం సెంటర్లో ట్రాన్సిట్ బూత్‌లు ఏర్పాటు చేసి పిల్లలకు పోలియో చుక్కలు ఏ ఎన్ ఎం ని తెలియజేశారు. డాక్టర్ ఖాదర్ వలి మాట్లాడుతూ దిత్వా తుపాన్ కారణంగా ఎక్కువ మోతాదులో వర్షాలు పడటం వలన వైరల్ ఫీవర్ రాకుండా చర్యలు తీసుకోవాలని ఎక్కడపడితే అక్కడ వేయరాదని మున్సిపల్ వాహనాలలో మాత్రమే వేయాలని ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలనిడ్రైడే గా పాటిం చాల న్నారు. 1 లేదా రెండు రోజులు జ్వరాలు ఉన్నచో వెంటనే పీహెచ్సీకి , జిల్లా వైద్యశాలకు వెళ్లి డాక్టరును సంప్రదించి చికిత్స చేయించుకోవాలని, క్షయ వ్యాధులను గుర్తించి గళ్ల పరీక్షకు అర్బన్ పిహెచ్సి కి గాని జిల్లా వైద్యశాలకు పంపించాలని తెలియజేశారు. మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ కూడా జ్వరాలు తీవ్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని ఏఎన్ఎమ్స్‌కి, ఆశాలకు. తెలియజేశారు.

మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ వైద్యాధికారి ఖాదరవల్లి

రెడ్ క్రాస్‌కు విరాళం అందజేత

ప్రజాశక్తి- కావలి:డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ విజయలు ఆదర్శ దంపతులని కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ పేర్కొన్నారు. డాక్టర్ రవి డాక్టర్ విజయ దంపతుల 43వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా కావలి రెడ్ క్రాస్ పాలక మండలి సభ్యులు, రెడ్ క్రాస్ సిబ్బంది వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్, డాక్టర్ విజయ దంపతులు అభ్యుదయ భావాలతో తమ వృత్తిని, ప్రవృత్తిని కొనసాగిస్తున్నారన్నారు. డాక్టర్ రవి కుమార్ పట్టణంలోని పలు సేవా, సాంస్కృతిక, క్రీడా సంస్థలకు గౌరవ అధ్యక్షులు గా వ్యవహరిస్తూ, వాటి అభివృద్ధికి తోట్పాటు అందిస్తున్నారనిపేర్కొన్నారు. కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం లో కాంపొనెంట్ బ్లాక్ తలసేమియా డే కేర్ సెంటర్ ఏర్పాటుకు విశేషకృషి చేశారన్నారు. కావలి లాంటి చిన్నపట్టణంలోతలసేమియా కేంద్రం నిర్వహించడం వ్యయ ప్రయాసలతో కూడుకున్న విషయమన్నారు. పలువురు పెద్దలు నిరాశ పరచినా పట్టించుకోకుండా తలసేమియా కేంద్రంఏర్పాటు చేసి, దాతలు కావలి వైద్యుల సహకారం తో తలసేమియా బాధిత చిన్నారులకు వైద్య సహాయంఅందజేస్తున్నారని పేర్కొన్నారు. వైస్ చైర్మన్ కె హరినారపరెడ్డిమాట్లాడుతూ, డాక్టర్ రవి, డాక్టర్ విజయ దంపతులు కులాంతర ఆదర్శ వివాహం చేసుకున్నారని, వారి పిల్లలకు కూడా కులాంతర వివాహాలు చేశారని, నమ్మిన సిద్ధాంతం జీవితాంతం కొనసాగించ డం అందరికీ సాధ్యపడదని అన్నారు. ఈ సందర్భంగా రవి విజయ దంపతులు లక్ష రూపాయలు విరాళం, తలసేమియా డే కేర్ సెంటర్ నిర్వహణ నిమిత్తం కోశాధి కారి ఆరికట్ల మధుసూదనరావుకు అందజేశారు. డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ, కావలి రెడ్ క్రాస్ లోత్వరలో కేన్సర్ అవగాహన, నిర్ధారణ, నివారణ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు.కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ వాకాటి విజయకుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ చామర్తి జనార్దన్ రాజు, డాక్టర్ విజయ, నరసింహారావు, డాక్టర్ పాములూరు శ్రీధర్, డాక్టర్ రమ్య, జనిగర్ల మనోహర్, నల్లిపోగు ప్రణీత్, బెజవాడ ప్రసన్నకుమార్, జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి, గాదిరెడ్డి హరనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలసేమియా కేంద్రంలో రక్తమార్పిడి చేయించుకుంటున్న చిన్నా రులకు నలంద విద్యాసంస్థల కరెస్పాం డంట్ వసీం, కావలి నియోజకవర్గం పి4 పథకం ఇన్‌ఛార్జి సదానందం, విశ్రాంత ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం రెడ్డి పౌష్టిక ఆహారం, మందులు అందజేశారు.

కాలువలో మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-ముత్తుకూరు:నెల్లూరు -ముత్తుకూరు రోడ్డు మార్గంలో రాష్ట్ర ప్రభుత్వ జల వనరుల శాఖ ముత్తుకూరు సాగునీటి కాలువలో మంగళవారం గుర్తు తెలియని పురుషుడు మృతదేహం లభ్యమైంది. బుడ్డీ డ్రెయిన్ వద్ద యంత్రం పనిచేస్తూ చెత్తను తొలగిస్తూ ఉండగా నీళ్లలో మృతదేహం ఉండడం చూసిన స్థానికలు పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా అక్కడకు అధికారులు చేరుకొని మతదేహాన్ని బయటకు తీసినారు. వయసు 45 సంవత్సరాలు ఉండచ్చని పోలీస్ శాఖ నిర్ధారించింది. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టినట్లు స్థానిక ఎస్ఐ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

భూములను క్రమబద్ధీకరణకు దరఖాస్తు

ప్రజాశక్తి-విడవలూరు:మండలంలోని సాదా బైనమా ద్వారా కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీకరించుటకు కాల పరిమితిని 31. 12.2027 వరకు పొడిగించడం జరిగిందని తహశీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో దరఖాస్తులను గ్రామ సచివాలయం ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న రైతులు 90 రోజుల్లో వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :మండలంలోని నువ్వూరుపాడు పంచాయతీ గ్రామ సచివాలయ పరిధిలోని అశ్వినిపురం గ్రామంలోని గిరిజన కాలనీకి చెందిన ఐతా చెంచమ్మ కుమారుడు పెంచలయ్య (24) అనారోగ్యం తో ఆకస్మికంగా మృతిచెందారు. ఆయనకు భార్య వనజ ఇద్దరు పిల్లలు ఉన్నారు. మంగళవారం విషయం తెలుసుకున్న నువ్వూరుపాడు గ్రామపంచాయతీ టిడిపి ప్రధానకార్యదర్శి షేక్ ఖాజావలి, సోదరుడు చిన ఖాజావలి అంత్య క్రియలకు తక్షిణ ఆర్థిక సహాయంగా రూ.5000 రూపాయలు అందించారు.కార్యక్రమం లో యూనిట్ఇన్‌ఛార్జి కొండ్రెడ్డి రమణారెడ్డి, బూత్ కన్వీనర్ రియాజ్, కవలకుంట సుబ్బారెడ్డి టీడీపీ కార్యకర్తలు చెంచుమని వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

సాయం అందజేస్తున్న దృశ్యం

రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కోవూరు:మండలంలోని పాటూరు నాలుగు రైతు సేవా కేంద్రాల్లో శనివారం "పొలం పిలుస్తుంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పి. మేరీకమల మాట్లాడుతూ, ఇటీవలి వర్షాల వల్ల వరి నారుమడులు దెబ్బతిన్న రైతులకు 80 శాతం రాయితీతో 1638 రకం వరి విత్తనాలను రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ ఆసిమా, విహెచ్ఎ కే. ప్రభ, వి.ఏ.ఏ. చందనతో పాటు రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం:మండలంలోని లింగంగుంట, మంచాలపల్లి గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారిణి ఈ.శైలజకుమారి పాల్గొని మాట్లాడారు. ఆరోగ్యవంతమైన నారు పెంచడానికి రైతులకు సూచనలిచ్చారు. .కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి కృష్ణవేణి, విఏ ఏ పెంచలయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

ఆర్ఓ వాటర్ మిషన్ అందజేత..

ప్రజాశక్తి-ఉదయగిరి:ఎఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదువుకున్న పూర్వ విద్యార్థి 1992 - 94 అమెరికాలో స్థిరపడిన జి. కొండా రెడ్డి విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి 35వేలు విలువ చేసే రెండు ఆన్‌లైన్ ఆర్ఓ వాటర్ మిషన్స్ ను కాలేజీ కి అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు ఆర్ఓ మిషన్స్ ఇచ్చిన కొండా రెడ్డి కి కాలేజీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ఉన్న తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయడం విద్యార్థుల ఆనందోత్సాహాలకు శుభపరిణామం అన్నారు. ఇక్కడ చదువుకుని ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయిలలో ఉన్నారన్నారు. వారు చదువుకున్న విద్యాసంస్థ లకు సహాయం చేయడం చాలా మంచి సంప్రదాయం అని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం కొండా రెడ్డి క్లాస్మేట్స్ అర్షద్,తాహేర్, గౌస్ బాష, సురేష్ తదితరులు పాల్గొన్నారు..

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-ఉదయగిరి :రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టే కోటి సంతకాల కార్యక్రమం నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక వైసిపి కార్యాలయంలో మండల కన్వీనర్ కొండా రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా ప్రతి కార్యకర్తకు ఇచ్చిన సంతకాల టార్గెట్ ను విజయవంతంగా పూర్తి చేయడంపై ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ కోటి సంతకాలను జిల్లా కేంద్రానికి తరలించేందుకు నియోజకవర్గ పరిధిలోని జెడ్‌పిటీసీలు ఎంపీపీలు ఎంపిటీసీలు సర్పంచులు నాయకులు కార్యకర్తలు ప్రతి గ్రామంలో నుండి పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, దస్తగిరి అహ్మద్, షంషేర్, సలీం, తదితర మండలాల నాయకులు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న దృశ్యం

పలువురికి పరామర్శ

ప్రజాశక్తి-వింజమూరు: వింజమూరులో ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన వైసీపీ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ మద్దూరి చెన్న కృష్ణారెడ్డిని, ఉదయగిరి వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి వారి ఇంటికెళ్లి పలకరించారు. జరిగిన ప్రమాదం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వింజమూరు ఎస్సీ నాయకులు గంగ పట్ల తిరుపతయ్య తండ్రి వెంకటయ్య ఇటీవల మరణించారు. వారి కుటుంబాన్ని మంగళవారం వారి నివాసానికి మేకపాటి రాజగోపాల్ రెడ్డి వెళ్లి పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

విచ్చలవిడిగా గంజాయి..

ప్రజాశక్తి-వింజమూరు:జిల్లాలో ఎక్కడపడితే అక్కడ గంజాయి బ్యాచ్ విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు సాగిస్తున్నారు. దీంతో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఉదయగిరి వైసీపీ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కాలం అయిందన్నారు. ఈ 18 నెలల్లో ప్రజలకు మేలు కంటే ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని తెలియజేశారు. గతంలో ఇలా విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు కానీ గంజాయి బ్యాచిలు రౌడీ మూకలు హత్యలు మానభంగాలు మన జిల్లాలో కనిపించలేదన్నారు. ఎక్కడో గంజాయి దొంగ చాటుగా అమ్మేవారన్నారు. అలాంటిది ఈరోజు జిల్లా నడిబొడ్డున విచ్చలవిడిగా గంజాయి బ్యాచ్లు తిరగడం పట్టపగలు హత్యలు చేయడం, మానభంగాలు ఎలాంటి కార్యకలాపాలకు అడ్డం పట్టి అలాగా తయారైందని విమర్శిం చారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పల్లాల కొండారెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, మద్దూరు బాబు, గోపిరెడ్డి రమణారెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

శబరిమలకు బయల్దేరిన అయ్యప్పలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: పట్టణంలోని అలఘనాథ స్వామి సన్నిధిలో ఆత్మకూరు జె. ఆర్. పేటకు చెందిన అయ్యప్ప స్వాములు మంగళవారం ఇరుముడి ధరించి శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి బయలు దేరారు.. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు 41 రోజులపాటు ఎంతో కఠోరమైన దీక్షలు నియమ నిబంధనలతో పాటించి గురు స్వామి ద్వారా అయ్యప్ప స్వాములకు ఇరుముడి కట్టించుకొని . ఇరుముడి నెత్తిన ధరించి శబరిమలకు బయలు దేరారు.కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి , కేత రవీంద్రారెడ్డి , మనోహర్ రెడ్డి, దాసరి మధుసూదనరావు, వెంకటేశ్వర్లు నాయుడు, విజయ భాస్కర్ రెడ్డి , సుబ్బరాజు, కొండయ్య, జమ్మల సుబ్బారెడ్డి, మన్న వెంకటేశ్వర్ రెడ్డి , బి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు ఎస్ఐ జిలాని వారి సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మంగళ వారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ ప్రాంతం నుండి సత్రం సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న వాహనాలను తొలగిస్తూ ట్రాఫిక్ ఎలాంటి ఇబ్బంది కలగకుండా వాహనాలను పెట్టుకోవాలని ఆ ప్రాంత వాహన దారులకు షాపుల నిర్వాహకులకు సూచించారు. మరోసారి రోడ్డుకు అడ్డంగా వాహనాలు పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారికి సూచించారు..

విట్స్ ఎన్ఎస్ఎస్.వారోత్సవాలు

ప్రజాశక్తి-కావలి.:జెఎన్టీయూ అనుబంధంగా పనిచేయుచున్న కావలి పట్టణ పిబిఆర్ విట్స్ ఎన్.ఎస్.ఎస్.యూనిట్ ఆధ్వర్యంలో, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మధుకర్ పర్యవేక్షణలో నేటి నుండి వారం రోజులపాటు ఆముదాలదిన్నె గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు జరుపబడుతాయి.ఈవారం రోజుల కార్యక్ర మంలో సుమారు 50 మంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొని గ్రామస్తులతో కలసి కట్టుగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేపడతారు. గ్రామస్తుల సహాయంతో వాలంటీర్లు సాంఘిక దురా చారాలనురూపుమాపే క్రమంలో ర్యాలీలను నిర్వంచడం, యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించుట, మొదలగు కార్యక్రమాలను చేపట్టుట జరుగుతుంది.సామాజిక కార్యక్రమాలలో పాలు పంచుకోవడం పట్ల విట్స్ కళాశాల చైర్మన్ విద్యాధర కుమార్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డా.. డి.ప్రత్యూష రెడ్డి, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కళాశాల సిబ్బంది, ప్రిన్సిపల్, డాక్టర్అనిల్ తమ సంతోషాల్ని వ్యక్తం చేశారు.

పెన్షనర్ల క్రీడా పోటీలు

ప్రజాశక్తి-కావలి: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఆల్ ఇండియా పెన్షనర్స్.డే. కోసం మంగళవారం స్థానిక మినిస్టేడియం మైదానం లో క్రీడా పోటీలు నిర్వహించారు. సంఘ సీనియర్ సభ్యుడు రిటైర్డ్ డైట్ లెక్చరరు తూపిలి సుందర రామిరెడ్డి ఈ క్రీడా పోటీలను ప్రారంభించారు. అధ్యక్షుడు ఆకులరమణయ్య మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలు ప్రతి సంవత్సరం ఇదే నెలలోజరుగుతాయని తెలిపారు. క్రీడలు మానసికోల్లాసాన్ని ,ఆహ్లాదాన్ని ఆరోగ్యాన్ని కలిగిస్తాయన్నారు. వృద్ధాప్యాన్ని మరచి క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారు లందరికి అధ్యక్షుడు ధన్యవాదాలు తెలిపారు.ఈ క్రీడలలో షాట్ పుట్ బాల్ త్రో ,డిస్క్ త్రో,క్యారమ్స్ , చెస్ పోటీలు జరిగాయి.70 సంవత్సరాలు లోపు 70, సంవత్సరాలు పైబడిన రెండు విభాగాల వారికి ఈ ఆటలు నిర్వహిం చారు. ఇందు 79మంది పెన్షనర్లు పాల్గొన్నారు.ఈ క్రీడా విజేతలకు ఈనెల 17వ తేదీన జరిగే ఆలిండియా పెన్షనర్స్ డే రోజు బహుమతి ప్రదానం జరుగుతుం దన్నారు..పెన్షనర్లందరూ ఆరోజు జరిగే కార్యక్రమంలో పాల్గొనాలని అధ్యక్షులు ఆకుల రమణయ్య విజ్ఞప్తి చేశారు.

PASSPORT LOST

I, KAMAKOTI NELABHOTLA W/o. NARAHARI SARMA NALABHOTLA , Residing at Flat No.402, 19th Cross, Balaji Nagar, Venkateswara Towers, Nellore, AP-524001. I have lost my **Passport bearing No.H5778608,** While I am going to A.C.Nagar, Nellore on the way. If anyone found please inform at the above address.

PASSPORT LOST

I, NARAHARI SARMA NELABHOT-LA S/o. Late NELABHOTLA SUB-BARAMAIAH, Residing at Flat No.402, 19th Cross, Balaji Nagar, Venkateswara Towers, Nellore, AP-524001. I have lost my **Passport bearing No.H5778609,** While I am going to A.C.Nagar, Nellore on the way. If anyone found please inform at the above address.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-మర్రిపాడు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కుష్టు వ్యాధి ఎయిడ్స్ డాక్టర్ ఖాదర్ వలి మంగళవారం సందర్శి ంచారు. ఆశాకా ర్యకర్తల దినోత్సవం సందర్భంగా సమా వేశంలో పాల్గొన్నారు. ఫారామీటర్స్ పై సమీక్ష జరిపి సిబ్బందికి పలు సూచనలు సలహా లిచ్చారు. తల్లిబిడ్డ సంరక్షణ, కుష్టు, క్షయ, సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తం చేసి జ్వరాల పరీక్షలు చేయా లన్నారు. ఆయన వెంట వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్, ఉన్నారు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore.
O.S.No. 275 / 2024

Bank of Baroda, Formerly Vijaya Bank, Brindavanam, Nellore.
Rep. by its **Chief Manager** - Plaintiff
Vs
Nannam Sri Hari - Defendant

Notice

To,
Nannam Sri Hari,
S/o **Ramesh,**
residing at Chennarayani Palem, Bogole, Juvvaladinne, Nellore, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే19-12-2025ది**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, బి.ఏ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the VIII Addl. District Judge : Nellore.
A.S.No. 133 / 2024

T. Vijaya Kumari - Appellant / Plaintiff
Vs
1. Kudumula Yakob (Died) and 6 others - Respondents / Defendants

Notice

To,
R3. Kudumula Mary, W/o **Peter,** D/o late **Yakob,**
R4. Kudumula Vimala Kumari, W/o **Elisha,** D/o late **Yakob,**
R5. Kudumula Sarala, W/o **Vijaya Kumar,** D/o late **Yakob,**
R6. Kudumula Prasanna, W/o **Satish,** D/o late **Yakob,**
R7. Kudumula Suvarna Bindu, D/o Late **Yakob,** R3, R4, R5, R6 & R7 are residents of B.J.P. Colony, Buja Buja Nellore, Nellore Rural Mandal, SPSR Nellore District.

పై నెంబరున అప్పిలెంట్ తే30-09-2024దిన నెల్లూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు O.S.No.612/2013 అను దావాలో ఇచ్చిన తీర్పుమీద పై తెలిపిన కోర్టులో అప్పీలు దాఖలు చేసియున్నారు. సదరు అప్పిలులో మీకు నోటీసు నిమిత్తం **తే05-01-2026ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వేమన గోపి, బి.కాం., ఎల్.ఎల్.బి.,
అప్పిలెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The Principal Motor Accidents Claims Tribunal : Nellore, A.P.
M.V.O.P.No. 474 / 2025

Allampati Samba Sivaiah - Claimant
Vs
1. Kolur Siddarth Gouda (Owner of the lorry) and 2 others - Respondents

Notice

To,
R1. Kolur Siddarth Gouda,
S/o **Kolur Rudrappa,**
owner the lorry bearing No.KA-34-C-9599, residing at 1st main, 5th Cross, Basaveshwara Nagar, Near Sangameshwara temple, Bellary, Karnataka State-583101.
R3. Ajes Ahamed, S/o **D.Ismail Sab,** driver the lorry bearing No.KA-34-C-9599, residing at Ward No.29, Khalid Nagar Opposite to Gousiya Masjid Bandi Hatti Street, Bellary town and District, Karnataka State.

పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారములు కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే23-12-2025ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

డి.రమేష్, బి.ఏ., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of The Principal Junior Civil Judge : Nellore
O.S.No. 750 / 2024

Andhra Pradesh Grameena Bank,
Erstwhile Andhra Pragathi Grameena Bank,
Padarupalli Branch, Nellore.
Rep. by its **Branch Manager** - Plaintiff
Vs
1. Palakeerthi Ravi Kumar and another - Defendants

Notice

To,
D1. Palakeerthi Ravi Kumar,
S/o **Venkaiah,** D.No. 26-10-1147, Auto Nagar Workers Colony, Padarupalli, Nellore City, SPSR Nellore District.
D2. Palakeerthi Venkaiah, S/o **Yellaiah,** D.No. 1-47, Indurthy Nagar, Telephone Quarters, Kottapatnam Road, Ongole City, Prakasam District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే02-01-2026ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

చుక్కా రమేష్, B.Com., B.L.,
షేక్ రూహి, M.Sc., L.L.B.,
యస్.సుధీర్, M.Sc., L.L.B.,
కె.హిమబిందు, M.B.A., L.L.B.,
కె.కిషోర్, B.Tech., L.L.B.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.